RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 139 | ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

కేంద్ర కులగణనలో

బీసీల లెక్క చెప్పాలి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లాలోని వేములవాడ రోడ్డులో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతిలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కలెక్టర్ హైమావతి , సీపీ రష్మీ పెరుమాళ్ పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి మంత్రులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

2 లో..

- బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి
- కేంద్రం చేస్తున్న కులగణనలో బీసీల లెక్క తేలాలి
- కోర్టు కేసుల నేపథ్యంలో రిజర్వేషన్లలో జాప్యం
- చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి
- ఇంకా అక్కడక్కడా దొరల పాలన
- మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు

పద్మభూషణ్ ఇవ్వాలి: బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ (జజుజ +ఝఅవంష్ట్ర ఖబఝితీ)కు పద్మభూషణ్ పురస్కారం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను హింసకు తావులేకుండా నిర్వహించడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఓటర్ల జాబితా నుంచి బంగ్లాదేశీయుల పేర్లను తొలగించడంలోనూ చొరవ చూపారని భట్టాచార్య ప్రశంసించారు.పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు వేసే పరిస్థితి ఏర్పడిందని సామిక్ భట్టాచార్య అన్నారు.

2

ముంబై బీచ్‌లో చెత్త

తొలగింపు.. రంగంలోకి దిగిన సీఎం భార్య, కుమార్తె..

గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని జుహూ బీచ్ వద్ద ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ భార్య అమృత, కుమార్తె దివిజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమంలో భాగంగా శనివారం జుహూ తీరంలో భారీగా క్లీన్ అప్ కార్యక్రమం చేపట్టారు. అనంత చతుర్దశి సందర్భంగా శుక్రవారం ముంబైలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరిగింది. మరుసటి రోజే జుహూ బీచ్‌లో సముద్ర తీరాన్ని శుభ్రం చేసేందుకు 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు.

2

నాగాలాండ్‌లో విషాదం.. కల్తీ

మద్యం సేవించి 19 మంది మృతి

నాగాలాండ్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద కల్తీ మద్యం సేవించిన తర్వాత 2 రోజుల వ్యవధిలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందినవారు 8 మంది, తుయెన్సాంగ్ జిల్లావాసులు 11 మంది ఉన్నారు.ఈ విషాద ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేసింది అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది?

ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్

షో గ్రాండ్ సక్సెస్!

2

ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో (ఖ్రూ×ఖూ) 2026 వేదికగా యూపీ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో వివిధ రంగాలకు చెందిన ఐదు ప్రముఖ సంస్థలకు రూ. 469 కోట్ల అంచనా వ్యయంతో పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు స్థల కేటాయింపు పత్రాలను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అందించారు. 71,190 చదరపు మీటర్ల భూమిని కేటాయించారు.

2

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనాలు పూర్తి..

పోలీసులకు సీపీ సజ్జనార్ అభినందనలు

భాగ్యనగరంలోని నాలుగు కమిషనరేట్‌లలో విజయవంతంగా గణేశ్ శోభాయాత్రలు ముగిశాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ ( ) వ్యాఖ్యానించారు. ఈ వేడుకకు సహకరించిన అన్నిశాఖల అధికారులను అభినందించారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో

తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుంది

2

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ పార్టీ మార్పు అంశంపైనా ఆమె స్పందించారు. ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పుబట్టారు. ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణపైనా కవిత స్పందించారు.

దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు

పెట్టడం సరికాదు: ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. దేవుళ్ల దగ్గర రాజకీయ నేతల పాటలు పెట్టడమేంటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ విష సంస్కృతినే అని చెప్పారు. హైదరాబాద్ సంస్కృతి జగిత్యాలకు కూడా పాకిందని తెలిపారు. వినాయకుడి దగ్గర శివపార్వతుల పాటలు పెట్టాలని సూచించారు.కనీసం గణేశ్ వాహనం ఎలుక గురించి పాడిన అభ్యంతరం లేదని ఎమ్మెల్యే సంజయ్ చెప్పుకొచ్చారు. రాజకీయ నేతల పాటలు పెడితే పోలీసులు జోక్యం చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. దేవుడి పాటల విషయంలో రాజకీయాలు వద్దని చెప్పారు. 'నేను రేవంత్‌రెడ్డితో కలిసి పని చేస్తున్నా.. అంత మాత్రానా జై రేవంత్‌రెడ్డి' అని అనాల్సిన పని లేదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

2

తెలంగాణ తెగువకు నిలువెత్తు

నిదర్శనం చాకలి ఐలమ్మ: కేసీఆర్

'ఉగ్రవాదాన్ని ఆపకపోతే

2

పరిణామాలు తప్పవు'.. పాక్‌కు భారత్ హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంలో కశ్మీర్ సహా 2025లో భారత్-పాక్ ఘర్షణ, సింధు జలాల ఒప్పందం తదితర అంశాలను ప్రస్తావించారు.

కేంద్ర కులగణనలో బీసీల లెక్క చెప్పాలి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

కేంద్రం చేస్తున్న కులగణనలో బీసీల లెక్క తేలాలి

కోర్టు కేసుల నేపథ్యంలో రిజర్వేషన్లలో జాప్యం

చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి

ఇంకా అక్కడక్కడా దొరల పాలన

మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

సిద్దిపేట జిల్లా,

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లాలోని వేములవాడ రోడ్డులో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతిలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కలెక్టర్ హైమావతి , సీపీ రష్మీ పెరుమాళ్ పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి మంత్రులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల లెక్కలను కేంద్ర ప్రభుత్వం తీస్తోందని.. బీసీల లెక్కలను ఎందుకు చెప్పట్లేదని ప్రశ్నించారు. కేంద్రం చేస్తున్న కులగణనలో బీసీల లెక్క తేలాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసుల నేపథ్యంలో రిజర్వేషన్లలో జాప్యం జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి:

మంత్రి వాకిటి శ్రీహరి

చాకలి ఐలమ్మ గొప్ప వ్యక్తి అని మంత్రి వాకిటి శ్రీహరి కొనియాడారు. ఇసునూర్ దొరపై ఆమె పోరాటం చేశారని తెలిపారు. ఇంకా అక్కడక్కడా దొరల పాలన కనబడుతోందని మంత్రి పేర్కొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు పద్మభూషణ్ ఇవ్వాలి: బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య

కోల్‌కతా:

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ (జజుజ +ఋఅవంష్ట్ర ఖబఋతీ)కు పద్మభూషణ్ పురస్కారం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సామిక్ భట్టాచార్య డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను హింసకు తావులేకుండా నిర్వహించడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. అలాగే, ఓటర్ల జాబితా నుంచి బంగ్లాదేశీయుల పేర్లను తొలగించడంలోనూ చొరవ చూపారని భట్టాచార్య ప్రశంసించారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు వేసే పరిస్థితి ఏర్పడిందని సామిక్ భట్టాచార్య అన్నారు. ఎన్నికల సమయంలో హత్యలు వంటి ఘటనలు చోటుచేసుకోలేదని, ఇందుకు జ్ఞానేశ్ కుమార్ కృషి కారణమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలు ఇలాంటి ఎన్నికలను చాలా అరుదుగా చూశారని, అందుకే సీఈసీకి బెంగాల్ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. భారతదేశపు మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ఇవ్వాలని ప్రతిపాదించారు. ఎన్నికల సంఘం పనితీరుపై ప్రస్తుతం వివాదం కొనసాగుతున్న వేళ భట్టాచార్య వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) ప్రక్రియ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సామిక్ భట్టాచార్య ఖండించారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన ఆరోపణలనూ కొట్టిపారేశారు. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడి ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును దెబ్బతీస్తున్నారనే రాహుల్ ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు.

ముంబై బీచ్‌లో చెత్త తొలగింపు.. రంగంలోకి దిగిన సీఎం భార్య, కుమార్తె..

ఇంటర్నెట్ డెస్క్:

గణేశ్ నిమజ్జనం అనంతరం ముంబైలోని జుహూ బీచ్ వద్ద ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం చేపట్టారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ భార్య అమృత, కుమార్తె దివిజ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమంలో భాగంగా శనివారం జుహూ తీరంలో భారీగా క్లీన్ అప్ కార్యక్రమం చేపట్టారు. అనంత చతుర్దశి సందర్భంగా శుక్రవారం ముంబైలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరిగింది. మరుసటి రోజే జుహూ బీచ్‌లో సముద్ర తీరాన్ని శుభ్రం చేసేందుకు 'సీ షోర్ షైన్ 2026' కార్యక్రమాన్ని నిర్వహించారు. మహారాష్ట్ర సీఎం భార్య అమృత, దివిజ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తీరంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. దివ్యాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'సీ షోర్ షైన్' కార్యక్రమాన్ని ఏటా నిర్వహిస్తున్నారు.. సముద్ర తీరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం, సామాజిక భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం వెనుక ముఖ్య ఉద్దేశం . గతంలోనూ ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు. 2024లో వెర్సోవా బీచ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి 3,000 మందికి పైగా స్వచ్ఛంద కార్యకర్తలు హాజరైనట్లు దివ్యాజ్ ఫౌండేషన్ తెలిపింది.

నాగాలాండ్‌లో విషాదం.. కల్తీ మద్యం సేవించి 19 మంది మృతి

ఇంటర్నెట్ డెస్క్:

నాగాలాండ్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద కల్తీ మద్యం సేవించిన తర్వాత 2 రోజుల వ్యవధిలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందినవారు 8 మంది, తుయెన్సాంగ్ జిల్లావాసులు 11 మంది ఉన్నారు. ఈ విషాద ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేసింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. ఏఎస్పీ బుంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? దాని వెనుక అసలు సూత్రధారులు ఎవరనే కోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నరు. ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక అనంతరం మరణాలకు గల కారణాలపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ ఘటనతో పోలీసులు ఆ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు 19 మందిని అరెస్ట్ చేసి, సుమారు 3 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత కల్తీ మద్యం సరఫరా మార్గాన్ని అరికట్టే దిశగా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. కాగా..1990 నుంచి నాగాలాండ్‌లో మద్య నిషేధ చట్టం అమల్లో ఉంది. అయినప్పటికీ అక్రమ మద్యం సరఫరాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని, లేబుల్ లేని అనుమానాస్పద అక్రమ మద్యాన్ని సేవించొద్దని అధికారులు ప్రజలకు సూచించారు.

ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో గ్రాండ్ సక్సెస్!

ఢిల్లీ,

ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో (ఖూ×ఞా) 2026 వేదికగా యూపీ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ (జు×ణూ) పరిధిలో వివిధ రంగాలకు చెందిన ఐదు ప్రముఖ సంస్థలకు రూ. 469 కోట్ల అంచనా వ్యయంతో పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు స్థల కేటాయింపు పత్రాలను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అందించారు. ఈ కేటాయింపుల ద్వారా జు×ణూ ప్రాంతంలో మొత్తం 71,190 చదరపు మీటర్ల భూమిని కేటాయించారు. ఈ ఐదు ప్రాజెక్టులు అందుబాటులోకి రావడం ద్వారా దాదాపు 4,625 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కేవలం పెట్టుబడి ప్రతిపాదనల స్థాయిలోనే కాకుండా, వాటిని నేరుగా క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ఈ కార్యక్రమం బాటలు వేసింది. కేటాయింపు పత్రాల అందజేత అనంతరం పారిశ్రామికవేత్తలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖాముఖి మాట్లాడారు. ఉత్తర్ ప్రదేశ్‌లో పారిశ్రామిక రంగాన్ని వేగవంతం చేయడం, స్థానిక తయారీ శక్తిని పెంచడం, సరఫరా గొలుసును బలోపేతం చేయడంపై ఆయన చర్చించారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు త్వరగా ఉత్పత్తి దశకు చేరుకునేలా పనులు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను అమిత్ షా కోరారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుంది

కల్వకుంట్ల కవిత ప్రకటన

హైదరాబాద్:

ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలంగాణ రక్షణ సేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఉప ఎన్నికలో తమ అభ్యర్థిని నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ పార్టీ మార్పు అంశంపైనా ఆమె స్పందించారు. ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పుబట్టారు. ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణపైనా కవిత స్పందించారు. క్లరికల్ తప్పిదాల కారణంగా అధికారులు ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. బీజేపీ ప్రోత్సాహంతో కుట్రపూరితంగా ఓట్ల తొలగింపు జరుగుతోందనే చర్చ ప్రజల్లో ఉందని కవిత పేర్కొన్నారు.

ఆదిలాబాద్ రిమ్స్ ఘటన బాధాకరం..

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. ఆదిలాబాద్ రిమ్స్‌లో చిన్నారుల మరణాలు అత్యంత బాధాకరమని అన్నారు. తెలంగాణలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం సరిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చిన్నారుల మరణాలపై ప్రభుత్వం సమగ్రంగా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నిమ్స్, నీలోఫర్ వంటి ఆస్పత్రుల్లో మంత్రులు ఫోన్ చేసినా బెడ్లు దొరకని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. పదకొండు రకాల ఆరోగ్య పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించలేదని కవిత ఆరోపించారు. ఆరోగ్యశ్రీ బకాయిలనూ ఇప్పటికీ విడుదల చేయలేదని మండిపడ్డారు.

పిల్లలు చనిపోతుంటే సింగపూర్ ఎలా చేస్తారు..

ప్రభుత్వ ఆస్పత్రులను మంత్రులు పట్టించుకోవడం లేదని కవిత విమర్శించారు. ప్రభుత్వ హాస్టళు ,, ఆస్పత్రులను ఆయా జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. ప్రతి జిల్లాలో తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రభుత్వ వైద్యశాలలను సందర్శించి పరిస్థితులను పరిశీలిస్తామని తెలిపారు. ఇంతమంది చిన్నారులు మరణిస్తుంటే తెలంగాణను డల్లాస్, సింగపూర్ తరహాలో అభివృద్ధి చేస్తామని ఎలా చెబుతారని సీఎం, మంత్రులను ప్రశ్నించారు. మరోవైపు, ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో 70 శాతం వినియోగించలేదని కవిత ఆరోపించారు. కోఠి ఆస్పత్రిలో మిడ్‌డే మీల్స్ ఏర్పాటు చేస్తామన్న ప్రతిపాదనను గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనుమతించలేదని పేర్కొన్నారు.

నా ఫామ్‌హౌస్ కబ్జా భూమిలో లేదు..

తన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను కవిత ఖండించారు. అక్కడ ఎలాంటి అక్రమ భూములు లేవని, ఇనాం, కబ్జా లేదా అసైన్డ్ భూమి లేదని చెప్పారు. తన ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదని, తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌కు వెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత పేర్కొన్నారు.

తెలంగాణ తెగువకు నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ: కేసీఆర్

హైదరాబాద్,

చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (ఖజ=) నివాళులు అర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవ ధిక్కార స్వరం.. రాష్ట్ర తెగువకు ఆమె నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. తెలంగాణ రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తేనే ఆమెకు నిజమైన నివాళి అర్పించినవాళ్లమవుతామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. నాటి రాచరిక పాలనలో, రాష్ట్ర రైతాంగ న్యాయమైన హక్కుల కోసం, ధిక్కార స్వరం వినిపించిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న సబ్బండ కులాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ అని కొనియాడారు.

ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయం..

నాటి భూస్వాములను ఎదిరించి ధిక్కార స్ఫూర్తిని.. నాటి చట్టాల పరిధిలో న్యాయస్థానంలోనూ పోరాడి గెలిచి ప్రజాస్వామిక నిబద్ధతను ప్రదర్శించిన ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కేసీఆర్ ప్రశంసించారు. ప్రజా ఆకాంక్షలకు వ్యతిరేకంగా సాగుతున్న, అస్తవ్యస్త పాలనా రాజకీయ పరిస్థితుల్లో ఆమె ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తి, ప్రదర్శించిన రాష్ట్ర తెగువ నేటి యువతకు అనుసరణీయమని పేర్కొన్నారు. శాంతియుత పంథాలో తాను ప్రారంభించిన మలిదశ తెలంగాణ సాధన పోరాటంలో ఐలమ్మ అందించిన పోరాటం ఇమిడి ఉందని తెలిపారు. చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చాటేలా.. బీఆర్ఎస్ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయాన్ని తీసుకువచ్చామని అన్నారు.

ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనాలు పూర్తి.. పోలీసులకు సీపీ సజ్జనార్ అభినందనలు

హైదరాబాద్,

భాగ్యనగరంలోని నాలుగు కమిషనరేట్‌లలో విజయవంతంగా గణేశ్ శోభాయాత్రలు ముగిశాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ ( ) వ్యాఖ్యానించారు. ఈ వేడుకకు సహకరించిన అన్నిశాఖల అధికారులను అభినందించారు. హోం గార్డ్ నుంచి ఐపీఎస్ అధికారుల వరకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో సీపీ సజ్జనార్ మాట్లాడారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎక్కువగా శోభాయాత్రలు జరిగాయని వెల్లడించారు.

ఖైరతాబాద్, బాలాపూర్ గణపతుల విగ్రహాలను సమయానికి నిమజ్జనం చేశాం..

భాగ్యనగరంలోని గణేశ్ నిమజ్జనోత్సవాల బందోబస్తు కోసం తెలంగాణలోని బయట జిల్లాల నుంచి సిబ్బందిని రప్పించామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనాలను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఖైరతాబాద్, బాలాపూర్ వినాయకుల విగ్రహాలను సమయానికి నిమజ్జనం చేశామని వెల్లడించారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈసారి గణనాథుల విగ్రహాలను దర్శించుకోవడానికి భక్తులు ఎక్కువగా వచ్చారని అన్నారు. 30 లక్షలకు పైగా భక్తులు ఖైరతాబాద్ గణేశ్‌ను దర్శించుకున్నారని చెప్పారు. బాలాపూర్ లంబోదరుడిని 15 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు.

48 గంటల పాటు పోలీసులు నిద్ర లేకుండా పనిచేశారు..

వినాయకుల శోభాయాత్రాల్లో కొన్ని కొన్ని లోపాలను గుర్తించామని.. వచ్చే రోజుల్లో వీటిని సరిదిద్దుకుంటామని సీపీ సజ్జనార్ చెప్పారు. రాబోయే రోజుల్లో మెరుగైన సేవలను అందిస్తామని స్పష్టం చేశారు. పోలీసు అధికారులు నిద్ర లేకుండా బందోబస్తు చేశారని తెలిపారు. శోభాయాత్రలో కలర్ పేపర్‌తో చాలా ఇబ్బంది అవుతోందని.. వచ్చేసారి వీటిని బ్యాన్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్నదానం చేసే ప్రాంతాల్లో చెత్తను ఇష్టానుసారంగా వేస్తున్నారని.. అది చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు. శోభాయాత్రలో అల్లరి చేసిన మందుబాబులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ అధికారులు ఈ వేడుక కోసం 48 గంటల పాటు నిద్ర లేకుండా పనిచేశారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

'ఉగ్రవాదాన్ని ఆపకపోతే పరిణామాలు తప్పవు'.. పాక్‌కు భారత్ హెచ్చరిక

ఇంటర్నెట్ డెస్క్:

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంలో కశ్మీర్ సహా 2025లో భారత్–పాక్ ఘర్షణ, సింధు జలాల ఒప్పందం తదితర అంశాలను ప్రస్తావించారు. బదులుగా భారత్ తన 'రైట్ టు రిప్లై' ద్వారా దీటుగా స్పందించింది. పాక్ ఉగ్రవాదానికి మద్దతిస్తోందని ఆరోపిస్తూనే.. ఆ పరిస్థితులు అలాగే కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఈ విషయమై భారత రాయబారి పేటల్ గహ్లోత్ మాట్లాడుతూ.. షెహబాజ్ వ్యాఖ్యలు వింతగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ప్రశ్నించిన ఆమె.. పగలు భద్రత గురించి మాట్లాడుతూనే, రాత్రివేళ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా అల్‌ఖైదా మాజీ అధినేత ఒసామా బిన్‌లాడెన్ పాక్‌లోనే ఉన్నారన్న విషయాన్నీ ప్రస్తావించింది భారత్. 9/11 దాడుల సూత్రధారి పాక్‌లోని సైనిక అకాడమీకి సమీపంలో నివసించిన విషయాన్ని గుర్తుచేసింది. 'ఉగ్రవాదంపై మాకు ఆత్మరక్షణ హక్కు ఉంది. దానిని వినియోగిస్తాం. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం కొనసాగితే పరిణామాలు తప్పవు' అని స్పష్టం చేసింది. 2025లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని కూడా భారత్ ప్రస్తావించింది. ఉగ్రవాదులకు ఎక్కడా దాక్కునేందుకు అవకాశముండదని గతంలోనే చూపామని చెప్పుకొచ్చింది. ఐరాసలో తన ప్రసంగంలో షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. దక్షిణాసియాలో 2025 తరహా ఘర్షణలు పునరావృతం కాకూడదంటే కశ్మీర్ సమస్యకు న్యాయమైన, సముచితమైన పరిష్కారం అవసరమన్నారు. దీనిపై స్పందించిన భారత్.. జమ్మూకశ్మీర్ భారత్‌లోనే అంతర్భాగమని స్పష్టం చేసింది. పీఓకేలో మానవ హక్కుల పరిస్థితిపై దృష్టి సారించాలని కోరింది. అక్కడి ప్రజలను అడిగితే పాక్ ప్రభుత్వ చర్యలు, మానవ హక్కుల ఉల్లంఘనల గురించి తెలుస్తాయని భారత ప్రతినిధి వ్యాఖ్యానించారు. ఇక ప్రజాస్వామ్యం, మానవ హక్కులపై మాట్లాడిన భారత్.. పాక్‌లో సైన్యానిదే ప్రధాన పాత్ర అని, ప్రభుత్వాలు మారినా కీలక నిర్ణయాల విషయంలో ఆ ప్రభావం కొనసాగుతోందని ఆరోపించింది. ఆ దేశంలో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరును, అక్కడి దైవదూషణ చట్టాలను కూడా ప్రస్తావించింది.

మహిళా డిగ్రీ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు నామకరణం చేయాలి

ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

నల్లగొండ అన్వేషనేత్రం:

నల్గొండ జిల్లా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో 131 చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నల్లగొండ జిల్లా కేంద్రాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకారులను ఎదిరించి పోరాడిన గొప్ప దీరా వనిత అని పేర్కొంటూ ఆమె మహిళా లోకానికి స్ఫూర్తిదాయకామని పిలుపునివ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మ ఆశాసాధన కోసం కృషి చేయాలని నలగొండ జిల్లా మహిళా డిగ్రీ కళాశాల పేరును చాకలి ఐలమ్మ నామకరణం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొండూరు సత్యనారాయణ,ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శిలు బండారు శంకర్ కమ్మల నరేష్ కుమార్,సంఘం సలహాదారులు కందుల విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ అది మల్ల లింగయ్య పెన్షనర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్కే జానిమియా జిల్లా నాయకులు ఈరిగి బిక్షం కొండన్న సుధీర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాధునికి వీడ్కోలు

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

గ్రేటర్ హైదరాబాద్ లో వివిధ చోట్ల ఏర్పాటు చేసిన వెల్కమ్ స్టేజ్ ల పైన కూర్చొని, హనుమంత్ రావు , మోత రోహిత్,అడిషనల్ డీసీపీ నర్సయ్య సార్,గరిగంటి రమేష్ అన్న,లక్ష్మణ్ యాదవ్ అన్న, గోకుల కళ్యాణ్,కొక్కు అనిల్ కుమార్,పాకనాటి జై కుమార్, బురెంగారి నర్సింగ్ రావు,జవ్వాజి కుమారస్వామి తో కలిసి నిమజ్జనానికి వెళ్తున్న గననాధులకు పూలు చల్లి స్వాగతం పలకడం జరిగింది.భైండ్ల శ్రీనివాస్
చైర్మన్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్మెంట్
ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ
హైదరాబాద్ సెంట్రల్.

మేడ్చల్ జిల్లాలో రేపు 'ఉల్లాస్' పరీక్ష: అదనపు కలెక్టర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఉల్లాస్ – నవ భారత సాక్షరతా కార్యక్రమం' కింద అక్షరాస్యత సాధించిన వారికి నేడు (సెప్టెంబరు 27న) జిల్లా వ్యాప్తంగా 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్' పరీక్ష నిర్వహించనున్నట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. వయోజన విద్యా శాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఈ పరీక్ష జరగనుందని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని 11 ఎంఎంసీ సర్కిళ్లు, 3 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 286 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, దాదాపు 27,385 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారని వివరించారు. గ్రామ పంచాయతీలు, వార్డు స్థాయిల్లో స్వచ్ఛంద ఉపాధ్యాయుల ద్వారా శిక్షణ పొందిన 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులు ఈ పరీక్ష రాయనున్నారని తెలిపారు. మూడు గంటల పాటు జరిగే ఈ పరీక్షా ప్రశ్నాపత్రంలో అభ్యర్థుల ప్రాథమిక అక్షరాస్యతకు సంబంధించి చదవడం, రాయడం, సాధారణ లెక్కల నైపుణ్యాలను పరీక్షిస్తారని స్పష్టం చేశారు.పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి మండలానికి మండల విద్యాధికారిని నోడల్ అధికారిగా, కేంద్రాల్లో డీఆర్‌డీఏ/మెప్మా ఆర్పీలను ఇన్విజిలేటర్లుగా నియమించామని తెలిపారు. అలాగే టాస్ పరిశీలకులతో పాటు రంగారెడ్డి డీడీఏఈ కె. అనిత నేతృత్వంలోని ప్రత్యేక బృందం పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుందని, జిల్లా విద్యాశాఖ అధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ పరీక్ష రాసే అభ్యర్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని, కేవలం వారు నేర్చుకున్న ప్రాథమిక విజ్ఞానాన్ని పరిశీలించేందుకే ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షకు ఎంపికైన వారంతా తమ వెంట ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకుని ఉదయం 9:30 గంటలకే సంబంధిత వార్డు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక సర్టిఫికెట్ అందజేస్తామని, అభ్యర్థులందరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

అన్నపురెడ్డిపల్లిలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అనుమతులు లేని ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్‌కు నోటీసులు జారీ

?కేజీబీవీలో విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, రేబీస్ నివారణపై అవగాహన

?అన్నపురెడ్డిపల్లి ,సెప్టెంబర్ 26:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ తుకారం రాథోడ్ శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతను పరిశీలించడంతో పాటు, వైద్య ఆరోగ్య కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, ప్రైవేట్ వైద్య సంస్థల నిబంధనల అమలును ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

?సబ్ సెంటర్‌లో రికార్డుల పరిశీలన

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఎర్రగుంట పరిధిలోని అన్నపురెడ్డిపల్లి సబ్ సెంటర్‌ను డీఎంహెచ్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాతాశిశు సంరక్షణ, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ఎప్పటికప్పుడు వివరాలు పక్కాగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు వేళకు ప్రాథమిక వైద్యం అందిస్తూ, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.

?అనుమతి లేని దయాగ్నస్టిక్ సెంటర్‌కు నోటీసులు

మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించిన తనిఖీల్లో కీలక అంశాలు వెలుగుచూశాయి. ఒక కేంద్రం ఎలాంటి అధికారిక అనుమతులు, రిజిస్ట్రేషన్ లేకుండా

నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన డీఎంహెచ్‌వో, సంబంధిత నిర్వాహకులకు తక్షణమే నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లోగా సరైన ధ్రువపత్రాలతో వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

?కేజీబీవీలో విద్యార్థినులతో ముఖాముఖి

అన్నపురెడ్డిపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను సందర్శించి విద్యార్థినుల వసతులు, భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న యాంటీ రేబీస్ వారోత్సవం సందర్భంగా కుక్కకాటు నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఒకవేళ కుక్కకాటుకు గురైతే ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, తక్షణమే గాయాన్ని సబ్బు మరియు స్వచ్ఛమైన నీటితో శుభ్రంగా కడిగి సమీప ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.

?దీంతో పాటు విద్యార్థినులు రోజూ సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, గోళ్లు క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, మరుగుదొడ్డి వాడిన తర్వాత మరియు భోజనానికి ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు. ఆరోగ్యవంతమైన అలవాట్లే ఆరోగ్యకరమైన సమాజానికి బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో స్థానిక వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, జిల్లా డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మోహన్, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాష్ రావు, పాఠశాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు,కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

యుపిఐ చార్జీలు ప్రజలకు భారమే!

అక్టోబర్ 15 నుండి దేశవాసులపై కేంద్రం మరో పన్నును విధించబోతోంది. యుపిఐ చెల్లింపులపై రూ. 2 వేలు దాటిన ఆర్థిక లావాదేవీలపై 0.4 % మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎం డిఆర్)పేరిట పన్ను వసూలుకు తెర లేవనుంది. ఒక్కో డబ్బు మార్పిడికి కనీసం రూ. 5 నుండి గరిష్టంగా రూ. 300 దాకా ఈ అదనపు భారం వినియోగదారులపై పడనుంది. దీని పై కేంద్రం ఎన్ని చిలుక పలుకులు చెప్పినా ఇది ముమ్మాటికీ జనంపై ఆర్థిక భారం మోపడమే. ప్రజలకు అలవాటైపోయిన విధానాన్ని ఖజానాకు రాబడి మార్గంగా మార్చుకోవడమే దీని ఉద్దేశం. ఇలా వసూలు అయ్యే సొమ్మును బ్యాంకులకు, ఈ యాప్‌లు నడిపే సంస్థలకు పంచుతామని ఎన్‌పిసిఐ అంటోంది. 2021 లో ప్రజలను ఆన్‌లైన్ పేమెంట్ వైపు మళ్లించేందుకు అప్పుడు నామమాత్రంగా ఉన్న ఎండిఆర్‌ను ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు ద్వారా సర్దుబాటు చేస్తూ వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనూ రూ. 2000 కోట్లు ఇందుకోసం కేటాయించారు. అయిదేళ్ల కాలంలో ఆన్‌లైన్ చెల్లింపులు లక్షల కోట్లలో పెరిగిపోవడం వల్ల ఈ సొమ్ము సరిపోదు. అందుకే ఈ కొత్త కోతలు మొదలుకానున్నాయి. ఎవరికీ డబ్బులు పంపాలన్నా మొబైల్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకున్న గూగుల్ పే, ఫోన్ పే లాంటి డిజిటల్ వాలెట్ ద్వారా ఆన్ లైన్ పేమెంట్ చేస్తున్నాం. పదేళ్ల క్రితం పెద్ద నోట్ల రద్దు, ఆ తర్వాత కోవిడ్ – 19 విజృంభణల కారణంగా జనం స్మార్ ఫోన్లు కొని, చెల్లింపులకు వాటిపై ఆధారపడడం ఎక్కువైంది. దేశంలోని 120 కోట్ల ఫోను వాడకందార్లలో సగానికి పైగా దీనికి అలవాటు పడిపోయారు. పర్సులో డబ్బులు పెట్టుకోవడం, బ్యాంకుల్లో క్యాష్ డ్రా చేయడం తగ్గిపోయింది. ఎటిఎంల వద్ద కూడా రద్దీ తగ్గింది. బ్యాంకులు ఎటిఎంల సంఖ్యను తగ్గించుకుంటున్నాయి. డబ్బు చలామణి ఎటిఎంల ద్వారా 10% కాగా, ఇంటర్ నెట్ పేమెంట్ 5%, మొబైల్ పేమెంట్ 85% కి పెరిగింది. ఆన్‌లైన్ చెల్లింపులవల్ల కరెన్సీ ముద్రణ కూడా తగ్గిపోయింది. గత అయిదేళ్ల కాలంలో ఆర్‌బిఐ కొత్త నోట్ల ముద్రణకోసం చేసే ఖర్చు గణనీయంగా పడిపోయింది. దీని కోసం ఏటా సుమారు రూ. 6వేల కోట్ల దాకా అయ్యే ఖర్చు రూ. 4.5 కోట్లకు తగ్గింది. కరెన్సీ నోటు జీవితకాలం 4 ఏళ్లు మాత్రమే. పనికిరాని నోట్ల స్థానంలో కొత్త వాటి కోసం ఏటా రూ. వేయి కోట్లు వెచ్చించాల్సి వస్తోంది. ఆర్‌బిఐ ప్రవేశ పెట్టనున్న ప్లాస్టిక్ కరెన్సీతో ఈ ఖర్చు కూడా తగ్గిపోతుంది. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ భాషా కోర్సులు నేర్చుకోండి తెలంగాణ తాజా వార్తలు-శ్రీంశీ =ఘుఀ – భూమి ఎవరి సొత్తు? ఈ రకంగా నగదు లావాదేవీలు తగ్గి బ్యాంకుల్లో సిబ్బంది అవసరం కూడా తగ్గిపోయింది. బ్యాంకుల్లో నియామకాలు తగ్గి ఏడాదికేడాది సిబ్బంది సంఖ్య కుదించుకుపోతోంది. ఇవన్నీ బ్యాంకు లాభాల వృద్ధిపై ప్రభావం చూపుతాయి. ఇప్పటికే ఏవేవో అజ్ఞాత రుసుముల ద్వారా ఖాతాల్లోంచి సొమ్ములు హరిస్తున్న బ్యాంకుల లాభాల గ్రాఫ్ పెరిగిపోతోంది. బ్యాంకుల్లో లాభాలు పెరిగితే అది ప్రభుత్వానికి ఆదాయం పెరిగినట్లే. కరెన్సీ ఖర్చు, బ్యాంకుల నిర్వహణ వ్యయం తగ్గి బ్యాంకింగ్ రంగం ద్వారా కేంద్రానికి వందల కోట్ల ప్రయోజనం దక్కుతోంది. ఇక యాప్‌ల విషయానికొస్తే అవి ఇప్పటికే లాభాల్లో ఉన్నాయి. 2017 లో ప్రారంభమైన గూగుల్ పే కు మన దేశంలో 50 కోట్ల వాడకందార్లున్నారు. 2025 లో అది రూ. 50 కోట్ల లాభాన్ని ఆర్జించింది. అది అమెరికాలోని ఆల్ఫాబెట్‌కు సొంతమైన గూగుల్‌కు అనుబంధ సంస్థ. యుపిఐ మార్కెట్‌ను 46% పంచుకుంటున్న ఫోన్ పే కూడా అమెరికాకు చెందిన వాల్ మార్ట్ కంపెనీది. బ్యాంకు లోన్‌లు, బీమా లాంటి వ్యాపారాల ప్రకటనల ద్వారా వాటిని అదనపు ఆదాయం ఉంటోంది. ఆన్ లైన్ పేమెంట్ ద్వారా వ్యాపారాభివృద్ధి పొందుతున్న సంస్థలు బ్యాంకులకు, పేమెంట్ ప్రాసెస్ చేసే కంపెనీకు ఇప్పటికే కొంత చార్జీలు చెల్లిస్తున్నాయి. కస్టమర్లపై ఎలాంటి భారం వేసే అవసరం లేకుండా ఈ వ్యవస్థలు లాభాలు పొందుతున్నాయి. పస్తుతం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎండిఆర్ వసూలు ముమ్మాటికీ ప్రజల సొమ్మును దోచుకోవడమే. గూగుల్ పే లాంటి విదేశీ సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టే బదులుగా దేశీయ భీమ్ యాప్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేసే అవసరం ఎంతో ఉంది. చైనాలో గూగుల్ పేను అనుమతి లేదు. ఆ దేశానికి వెళ్ళగానే అక్కడి యుపిఐ వేదికలైన అలీ పే తదితరాలను డౌన్ లోడ్ చేసుకోవలసిందే. సాంకేతికంగా ఎంతో ముందున్నామని చెప్పుకొనే మనకు దీటైన సొంత పేమెంట్ యాప్ లేకపోవడం శోచనీయం. కొత్త చార్జీలు కస్టమర్లపై పడవు, పూర్తిగా వ్యాపారులే భరిస్తారని ప్రభుత్వం చెబుతోంది. ఎప్పటి మాదిరిగానే వినియోగదారులు యుపిఐ చెల్లింపులను ఉచితంగానే పొందవచ్చు అని ఆర్థిక శాఖ తెలుపుతోంది. -శ్రీంశీ =ఘుఀ – ఫార్మా(డ్రగ్స్ మత్తులో యువత అయితే వ్యాపారుల పద్ధతి అందుకు భిన్నంగా ఉంది. ఉత్తరప్రదేశ్ లోని వ్యాపారులు ఈ విధానంపట్ల తమ నిరసనలు ప్రదర్శిస్తున్నారు. నగదు ద్వారానే అమ్మకాలు ఉంటాయని బోర్డులు పెట్టారు. చక్కెర నగదుపై రూ. 60, యుపిఐ అయితే రూ. 61 అని సరుకుల ధరల వివరాలు విడివిడిగా వాటిపై ఉన్నాయి.ఎవరికీ నష్టం లేకుండా సజావుగా సాగుతున్న ఈ చెల్లింపు వ్యవస్థ నుండి ప్రైవేటు సంస్థలకు లాభాలు తెచ్చిపెట్టాలనే ఆలోచన పూర్తిగా ప్రజా వ్యతిరేక చర్య. కాంగ్రెస్ ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తునట్లు లేదు. విపక్ష పార్టీలు స్తబ్దుగా ఉన్న చోట ఇప్పుడు యువత కదిలి వస్తోంది. ఎండిఆర్ ప్రవేశాన్ని కూడా అదే స్థాయిలో నిలవరించవలసిన అవసరం ఉంది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

ముంబయి :

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం

వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

ముంబయి :

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళొరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,

అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ల శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %శ్రీంశీ =ఘుఀ% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

రూపాయి చారిత్రాత్మక పతనం డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి :

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

అన్వేషనేత్రం

వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళులు: మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు

మిర్యాలగూడ,అన్వేషనేత్రం:

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కుమారి నర్రా శ్రీజా రెడ్డి, మున్సిపల్ అధికారులు,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొని వీరనారి ఐలమ్మ కు నివాళులర్పించారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు..కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ

హైద్రాబాద్, అన్వేషనేత్రం:

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ముందుగా గోపాలనగర్‌లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా శాంతిభద్రతలను పర్యవేక్షిస్తూ సహకరించిన మియాపూర్ సీఐ జయరాం కు ఆత్మీయ స్వాగతం పలికి సన్మానించారు. అలాగే సెక్టర్ ఎస్ఐ నరసింహారెడ్డి,ఇన్‌చార్జ్ ఏఎస్ఐ సంగయ్య ను గాదె శివ,సీనియర్ నాయకులు వాసిరెడ్డి సుధీర్ తో కలిసి సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి కి కూడా ఆత్మీయ స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం గోపాలనగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తదుపరి భగత్‌సింగ్ నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ మధు, కాలనీ పెద్దల నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకున్నారు. కేపీహెచ్‌బీ 6వ ఫేజ్ ఎన్ఎస్‌జీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మనోజ్ చౌదరి, రామారావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీనగర్‌లో మన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐస్‌క్రీమ్ వెంకటరెడ్డి గారి నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసిరెడ్డి సుధీర్ గారు, ప్రొఫెసర్ డాక్టర్ కర్ణాకర్ రెడ్డి,అజయ్ కుమార్ ,శివరెడ్డి,రామారావు, సురేష్,వరుణ్,రంజిత్, శ్రీనివాస్ రెడ్డి,అన్నే బాబ్జీ,వెంకటసాయి, రాజేంద్ర, శివనాగరాజు,మండవ అనిల్,అర్జున్,రామ్ చౌదరి, గోపి తదితరులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, యువత, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న అన్ని మండపాల నిర్వాహకులకు, భక్తులకు గాదె శివ శుభాకాంక్షలు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో సమాజంలో భక్తి, ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షించారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ సాగించిన ధైర్య పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని, మహిళా సాధికారత మరియు సామాజిక చైతన్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.కుందూరు జయవీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే.

వీరనారి చాకలి ఐలమ్మకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఘన నివాళి

తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్న బాలు నాయక్

భూమి, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తి

హైదరాబాద్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 26 :

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించి ఆమె పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యానికి, పోరాట పటిమకు ప్రతీక. భూమి కోసం, పేదల హక్కుల కోసం నాటి భూస్వామ్య వ్యవస్థను ధైర్యంగా ఎదిరించిన ఆమె పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. 1895లో జన్మించిన ఆమె, విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి ఆధిపత్యాన్ని ఎదిరించి తన సాగుభూమిపై హక్కు కోసం చేసిన పోరాటంతో ప్రజల్లో చైతన్యం నింపారు. ఆంధ్ర మహాసభతో అనుబంధం ఏర్పరచుకొని నాటి భూస్వామ్య, నిజాం పాలనా వ్యవస్థలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల్లో భాగస్వామ్యమయ్యారు. అణచివేతకు తలవంచకుండా హక్కుల కోసం నిలబడాలనే గొప్ప సందేశాన్ని ఐలమ్మ తన జీవితం ద్వారా అందించారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత ముందుకు సాగేందుకు ఆమె పోరాట స్ఫూర్తి మార్గదర్శకంగా నిలుస్తుంది. యువత ఆమె జీవితాన్ని, త్యాగాలను తెలుసుకొని సమాజ సేవలో ముందుండాలి అని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆమె ఆశయాలను భావితరాలకు అందించడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే తెలిపారు.

హభయహస్త పథకం అమలు చేయాలని..బైక్ ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ

భువనగిరి,అన్వేషనేత్రం సెప్టెంబర్ 26 :

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ అన్న పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఇటికాల ఆంజనేయులు మాదిగ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు మంద మహేష్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది అంబేద్కర్ అభయస్తం పథకాన్ని అమలు పరచడానికి, ఎస్సీల అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చాలని అలాగే అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పాలక ప్రభుత్వంపై ఒత్తిడికై అక్టోబర్ 5వ తేదీన అడ్డగూడూరు నుండి భువనగిరి వరకు జరుగు బైకు ర్యాలీని జయప్రదం చేయాలని. అడ్డగూడూరు మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేసి మాట్లాడుతూ అంబేద్కర్ హభయహస్త పథకం వెంటనే అమలు చేయాలని వచ్చేనెల 5 తారీకు నుండి అడ్డగూడూరు మండల కేంద్రం నుండి భువనగిరి జిల్లా కేంద్రం వరకు జరుగు బైక్ ర్యాలీ నీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల అధ్యక్షుడు మంద మహేష్ బైరపాక నాగరాజు సంగీ స్వామి కొంపల్లి వెంకట్ పల్లె నవీన్ కూరెళ్ళ సైదులు నార్కట్ పల్లి సోమయ్య కూరెళ్ళ మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

మహేష్ గౌడ్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

హైదరాబాద్,అన్వేషనేత్రం:

పిసిసి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్ల మారు సుధాకర్ జిల్లా అధ్యక్షురాలు సిద్ధంకిలత శివాజీ నగర్ ఇన్చార్జి దేవేందర్ శంకర్ వసంత పలువురు ఎమ్మార్పీఎస్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని పిసిసి అధ్యక్షున్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సన్మానం చేయడం జరిగింది.

అణగారిన వర్గాల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

సూర్యాపేట,అన్వేషనేత్రం :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం సేవాదళ్ సైనికులు ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ సాగించిన ధైర్య పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలని, మహిళా సాధికారత మరియు సామాజిక చైతన్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సేవాదళ్ సైనికులు నివాళులర్పించారు.

ముదిరాజుల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి-మంత్రి వాకిటి శ్రీహరి

పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ప్రపంచ స్థాయిలో రాణించేలా చేయాలి- మంత్రి వాకిటి శ్రీహరి

ముదిరాజుల సంఖ్యాబలాన్ని సామాజిక, రాజకీయ బలంగా మార్చుకోవాలి: మంత్రి వాకిటి శ్రీహరి

బీసి డి నుంచి ఏ లోకి మార్చాలనే ప్రక్రియను ప్రారంభించాల ఆలోచనలు ప్రభుత్వం ఉంది

హైదరాబాద్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 26:

ముదిరాజుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా, సమిష్టిగా ముందుకు సాగాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు ఢ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ముదిరాజుల సమస్యలు, రిజర్వేషన్లు, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తాను ఎప్పటికీ వెనుకడుగు వేయబోనని మంత్రి స్పష్టం చేశారు. "ముదిరాజుల కోసం ఏ అవకాశం వచ్చినా, నా పదవిని నా వ్యక్తిగత ప్రయోజనానికి కాకుండా జాతి ప్రయోజనానికి ఉపయోగించడమే నా లక్ష్యం" అని పేర్కొన్నారు. ముదిరాజులు సంఖ్యాపరంగా బలమైన సామాజిక వర్గమని, స్థానిక సంస్థల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లుగా అనేక మంది ప్రాతినిధ్యం వహిస్తున్నారని మంత్రి అన్నారు. ఈ సంఖ్యాబలాన్ని మరింత రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులగణనతో సంఖ్యాబలం స్పష్టమైంది తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో ముదిరాజుల జనాభా సుమారు 26.36 లక్షలు, 7.43 శాతంగా నమోదైనట్లు తాజా ప్రచురిత వివరాలు వెల్లడిస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ గణాంకాలు ముదిరాజుల సంఖ్యాబలాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని, ఈ సమాచారాన్ని విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమం వంటి అంశాల్లో విధానపరమైన చర్చలకు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కులగణనలో లభించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు సాగాలి

ముదిరాజుల చరిత్రలో పండుగ సాయన్న ఒక గొప్ప స్ఫూర్తి అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పేదలు, బడుగు వర్గాల కోసం పోరాడిన పండుగ సాయన్న వారసత్వాన్ని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా గుర్తించే అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, ముదిరాజు ప్రతినిధులతో కలిసి చేసిన ప్రయత్నాలకు ఫలితం లభించిందని మంత్రి తెలిపారు.

విద్యతోనే భవిష్యత్ మారుతుంది

ముదిరాజు కుటుంబాలు తమ పిల్లలను తప్పనిసరిగా ఉన్నత విద్య చదివించాలని మంత్రి సూచించారు. ముదిరాజు బిడ్డ అమెరికాకు ఎందుకు వెళ్లకూడదు? పెద్ద వ్యాపారవేత్త ఎందుకు కాకూడదు? ఐఏఎస్, ఐపీఎస్ ఎందుకు కాకూడదు?" అని ప్రశ్నించారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని, ముదిరాజు యువత ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, సాంకేతిక రంగాల్లో ముందుకు రావాలని సూచించారు. సమాజంలో ఇప్పటికే అనేక మంది ముదిరాజులు ఉన్నత స్థాయికి ఎదిగారని, వారి సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

ం ఉండాలి కానీ అదే మొత్తం సమాజానికి పరిమితి కాకూడదని మంత్రి అన్నారు. సమాజంలోని ఇతర వర్గాలతో కలిసి ముందుకు సాగుతూ, రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలని సూచించారు. మనమంతా ఒక మాట మీద నిలబడితేనే మన హక్కులను సాధించుకోగలం. చట్టసభల్లో మన ప్రాతినిధ్యం పెరిగితేనే మన సమస్యలను బలంగా వినిపించగలం" అని మంత్రి అన్నారు. ముదిరాజుల హక్కుల కోసం జరుగుతున్న ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని, ఈ విషయంలో తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మన పిల్లల భవిష్యత్ కోసం, మన సమాజ అభివృద్ధి కోసం, రాబోయే తరాల హక్కుల కోసం మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని మంత్రి పిలుపునిచ్చారు.

అన్వేషనేత్రం

జనగామలో మంత్రి పొంగులేటి కి ఘన స్వాగతం

జనగాం, అన్వేషనేత్రం సెప్టెంబర్ 26:

జనగామ జిల్లా పర్యటనలో భాగంగా మున్సిపాలిటీకి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి, కళాకారుల డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి,జిల్లా పార్టీ నాయకులు, కౌన్సిలర్లు,స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మంత్రి పొంగులేటి ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదాన్ని తెలుపుతూ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

అన్వేషనేత్రం, హైదరాబాద్:



భూమి కోసం... భుక్తి కోసం... వెట్టిచాకిరీ విముక్తి కోసం...

అణగారిన ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన పోరాట స్ఫూర్తి.నాటి నిజాం పాలనలోని భూస్వామ్య, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ, సామాన్య ప్రజలకు ధైర్యాన్ని నింపిన ఐలమ్మ గారి జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం.

ఆమె పోరాటం కేవలం ఒక వ్యక్తి కోసం జరిగిన పోరాటం కాదు --- సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, సమానత్వం కోసం సాగిన ఉద్యమానికి ప్రతీక.ఆమె ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు,న్యాయం అందేలా ముందుకు సాగడమే ఆమెకు అందించే నిజమైన నివాళి.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ...మందుల సామేలు తుంగతుర్తి శాసనసభ్యులు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

యాదాద్రి భువనగిరి, అన్వేషనేత్రం :

రామన్నపేట మండలంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను రామన్నపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా

నిర్వహించారు.ఉపాధ్యాయుడే జ్ఞాన దీపం – గురువే దైవం"లి అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని కొనియాడారు. అనంతరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, విద్యాధికారి,ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భారత ఆర్థిక పునరుజ్జీవనానికి దిక్సూచి :స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్

హైద్రాబాద్,అన్వేషనేత్రం:

స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు..భారత ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న వేళ దేశానికి దృఢమైన ఆర్థిక దిశను చూపించిన మహోన్నత నాయకుడు, అసమాన ఆర్థికవేత్త, నిష్కళంక రాజనీతిజ్ఞుడు, భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ

డా. మన్మోహన్ సింగ్.దేశ ఆర్థిక వ్యవస్థను ఆధునికీకరించడంలో సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భారత ప్రగతికి బలమైన పునాదులు వేసిన దార్శనికుడు డా. మన్మోహన్ సింగ్.ఆర్థిక క్రమశిక్షణ, నిపుణత, నిబద్ధత, మౌనం వెనుక దాగిన అపారమైన విజ్ఞతతో భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వేదికపై బలమైన శక్తిగా నిలబెట్టేందుకు విశేష కృషి చేసిన మహనీయుడు.పదవిని అధికార ప్రదర్శనకు కాకుండా దేశ సేవకు అంకితం చేసిన నిరాడంబర నాయకుడిగా, ప్రజాస్వామ్య విలువలు, పారదర్శకత, సమగ్ర అభివృద్ధి పట్ల తన జీవితాంతం నిబద్ధతను చాటిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనది.భారత ఆర్థిక చరిత్రలో ఆయన వేసిన ముద్ర చెరగనిది...దేశ ప్రగతి పథంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి...తరతరాలకు ఆయన ఆలోచనలు, ఆర్థిక దార్శనికత స్ఫూర్తిదాయకం. జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు వేముల వీరేశం ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే.

బీఆర్ఎస్‌కు గుడ్‌బై.. కాంగ్రెస్‌లోకి అనిశెట్టి రామకృష్ణ

సీతక్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న పసర రైస్‌మిల్లు యజమాని

అన్వేషనేత్రం,గోవిందరావుపేట :

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గ్రామానికి చెందిన రైస్‌మిల్లు యజమాని అనిశెట్టి రామకృష్ణ బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా అనిశెట్టి రామకృష్ణకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వివిధ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి ముందుకు వస్తున్నారని నాయకులు తెలిపారు. ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, గ్రామస్థాయి నుంచి పార్టీకి ప్రజల మద్దతును కూడగడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో అనిశెట్టి రామకృష్ణ కాంగ్రెస్‌లో చేరడం పార్టీకి మరింత బలం చేకూర్చిందని నాయకులు పేర్కొన్నారు.మంత్రి సీతక్క నాయకత్వం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ మార్గదర్శకత్వంలో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు అన్నారు. కాంగ్రెస్ కుటుంబంలోకి వచ్చిన అనిశెట్టి రామకృష్ణకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాసర్ల రాంబాబు, గుండెబోయిన అనిల్ యాదవ్, కాడబోయిన రవి, దేపాక కృష్ణ, గొంది కిరణ్, తొడుసు కుమార్ తదితర పాల్గొన్నారు.

గూడూరు జయశ్రీకి అండగా ఉంటాం

-న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం!

-జయశ్రీని బంధించిన మీరాబాయిపై ఎందుకు చర్యలు ఏవి?

-5 రోజుల నుండి నరకం చూస్తున్న బాధితురాలు!

-ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనేనని వెల్లడి!

-సిపి,జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టి సారించాలి!

-గతంలో రాసిచ్చిన ఇల్లుతో పాటు ఆస్తులను ఇప్పించాలి!

-బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి!

-లేకపోతే ఐద్వా ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం!

-ఐద్వా అధ్యక్షురాలు మేడరాజు రమాదేవి!

-జయశ్రీకి ఐద్వా,ప్రజా సంఘాల నాయకుల మద్దతు!

హనుమకొండ,అన్వేషనేత్రం :

అత్త మీరాబాయితో వేధింపులకు గురై బలవంతంగా ఐదు రోజుల నుండి ఇంట్లో బంధించబడిన గూడూరు జయశ్రీ కుటుంబానికి అండగా ఉంటామని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) అధ్యక్షురాలు మాడరాజు రమాదేవి స్పష్టం చేశారు.హన్మకొండ రాంనగర్ లో అత్త మీరాబాయి వలన ఇంట్లో బంధించబడిన జయశ్రీ చేస్తున్న నిరసన ఆందోళనలు ఐదవ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా శనివారం ఐద్వా మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులైన గూడూరు జయశ్రీ తో పాటు ఆమె కూతురు తేజస్వితో వారు బంధించబడిన ఇంటి కిటికీలోంచి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఇంటి ముందు నిరసన దీక్ష చేస్తున్న జయశ్రీ కుమారుడైన కార్తీక్ కు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ ఇంట్లో బంధించడం వలన జయశ్రీ తో పాటు ఆమె కూతురు తేజస్విని ఐదు రోజుల నుండి తిండి,నిద్ర లేక నరకయాతన అనుభవిస్తున్నారని,ఆమెను బంధించిన అత్త మీరాబాయిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పోలీస్ అధికారులను వారు ప్రశ్నించారు.ఈ చర్యలు ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తాయని అన్నారు .వెంటనే పోలీస్ కమిషనర్ శ్వేత,జిల్లా కలెక్టర్ చాహత్ పాజ్పాయ్,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టి సారించి అత్త మీరాబాయిని చట్ట ప్రకారం శిక్షించాలని,గతంలో నోటరీ డాక్యుమెంట్ ద్వారా జయశ్రీ ఆమె పిల్లలకు రాసి ఇచ్చిన ఇల్లుతోపాటు మిగతా ఆస్తులను ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. లేకపోతే ఐద్వాతోపాటు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు అడుప తార,తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళ నాయకులు ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూప, జిల్లా నాయకురాలు తాటికొండ సద్గుణ, ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్, దళిత ప్రజా సంఘం నాయకుడు పోలేపాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బినామీల చిట్టా బయటపడిందనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు: టిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ తీవ్ర హెచ్చరిక

ఫైర్ బ్రాండ్ కేజేఆర్ కాలనీ సర్పంచ్ ధనావత్ సిద్దు నాయక్ తీవ్ర ఆగ్రహం

మిర్యాలగూడ,అన్వేషనేత్రం :

మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, ఎఱ నాయకుల అక్రమాలు,బినామీల చిట్టాను ఆధారాలతో సహా బయటపెట్టినందుకే ఓర్వలేక కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై లేనిపోని అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.దామరచర్ల మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నేతల వైఖరిని ఎండగడుతూ కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు తన హయాంలో సొంత బినామీలతో వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు చేయించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.గత 9 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో దామరచర్ల మండలంలో బిఆర్ఎస్ నాయకులు విచ్చలవిడిగా అక్రమాలు,అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు.బిఆర్ఎస్ నేతల బినామీలు, వారి అవినీతి చిట్టాను ఆధారాలతో సహా కాంగ్రెస్ నేతలు రట్టు చేయడంతో, తట్టుకోలేకనే దృష్టి మళ్లించేందుకు రోజుకో ప్రెస్ మీట్ పెడుతూ బురదజల్లుతున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే పై అబద్ధాలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని,బిఆర్ఎస్ నేతలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని తీవ్రంగా హెచ్చరించారు.ఎమ్మెల్యే స్థానికతపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు. ఆయన పెంచికల్ దిన్నె గ్రామంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివారని, ఆయన స్థానికుడు కాదని నిరూపిస్తే తామందరం శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటామని సవాల్ విసిరారు.ఎమ్మెల్యే చొరవతోనే పవర్ ప్లాంట్ ద్వారా స్థానిక గిరిజనులకు 350 నుంచి 400 వరకు ఉద్యోగాలు కల్పించామని, గతంలో బిఆర్ఎస్ తీసుకొచ్చిన కాంట్రాక్టర్లే అక్కడ ఉన్నారని స్పష్టం చేశారు.

బిఎల్ఆర్ గురించి మాట్లాడే అర్హత మీకుందా...? సర్పంచ్ బెజం సాయి

మిర్యాలగూడ,అన్వేషనేత్రం:

మిర్యాలగూడ శాసనసభ్యులు అన్న బిఎల్ఆర్ మీద ప్రెస్ మీట్ పెట్టి అవాకులు, చవాకులు పేలిన దామరచర్ల మండల బీఆర్ఎస్ నాయకుల్లారా మీరంతా పొద్దు తిరుగుడు పువ్వులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్ అయితారు. పేద ప్రజలకు సహాయం చేసే మా బిఎల్ఆర్ గురించి మాట్లాడే అర్హత మీకుందా? పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను సర్పంచులుగా, కౌన్సిలర్లుగా, చైర్మెన్గా, వైస్ చైర్మన్ గా తన సొంత డబ్బులతోటి గెలిపించుకున్న చరిత్ర మాది మీరు ఎన్నడైనా పిల్లికి బిక్షం పెట్టి ర్రా...మా నాన్న పేరు బెజ్జం ఎర్ర సోమయ్య ఆయన కొడుకుగా మీకు సవాల్ విసురుతున్న మా బిఎల్ఆర్ తెలంగాణ వాసి అని తెలంగాణ స్థానికత విషయంలో మీకు దమ్ము ధైర్యం ఉంటే ఉమ్మడి మిర్యాలగూడ నియోజకవర్గం, నేరేడుచర్ల మండలం, పెంచికల్ దిన్న గ్రామంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నాడు నా అమ్మమ్మ ఊరు అదే నా అత్త ఊరు అదే నా సొంత మేనమామ నాయిని సైదులు మా బి ఎల్ ఆర్ క్లాస్మేట్స్ ఇది తప్పని మీ తండ్రి పేరు చెప్పి నిరూపించండి.అంతేగాని చేతగాని మాటలు మాట్లాడితే ఖబర్దార్ అని అన్నారు.

అన్వేషణ నేత్రం

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తొర్రూర్,అన్వేషనేత్రం :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాలు, ధైర్యసాహసాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల సోమన్న ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి రవీంద్రచారి , తొర్రూర్ పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మార్కెట్ డైరెక్టర్ అచ్చిరెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మంగళపల్లి యాకయ్య,గుండాల నరసయ్య చిత్తలూరీ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,ఎడ్ల వెంకటరెడ్డి,జంజరాల మనోహర్,కర్ర అశోక్ రెడ్డి,నల్లపు రాజు, గోపాల గిరి సర్పంచ్ ,మంగళపల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నకిరేకల్,అన్వేషనేత్రం:

తెలంగాణ వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పిస్తున్నాను. దొరల దోపిడీకి, భూస్వాముల అణిచివేతకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన ఆమె జీవితం యావత్ తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకం. ఆమె చూపిన తెగువ, ఆత్మగౌరవం నేటి తరాలకు మార్గదర్శకం.ఆమె ఆశయ సాధన కోసం, సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం మనమందరం కృషి చేద్దాం.

తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ చలకాని వెంకన్న కు ఘన సన్మానం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

అన్వేషనేత్రం,హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికై , మొట్టమొదటిసారిగా నకిరేకల్ నియోజకవర్గానికి విచ్చేసిన చలకాని వెంకన్న ను ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చలకాని వెంకన్న ను

శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందించి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.
ఈ సన్మాన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతు నకిరేకల్ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయిలో ఇంతటి ఉన్నత పదవిని చేపట్టడం నియోజకవర్గానికే గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

భూమి కోసం.. సమానత్వం కోసం ఐలమ్మ పోరాటం.. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ,సెప్టెంబర్ 26 (అన్వేషనేత్రం):

భూమి కోసం, సమానత్వం కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జీవితం, పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జునసాగర్ రోడ్డులో ఉన్న ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా కిష్టాపురంలో 1895లో జన్మించిన చాకలి ఐలమ్మ పేదల భూమి కోసం ఎనలేని పోరాటం చేశారని తెలిపారు. అప్పటి దేశ్‌ముఖ్‌లకు ఎదురొడ్డి నిలిచి, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరవనితగా ఐలమ్మ గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమానత్వం కోసం ఆమె చేసిన కృషి, పోరాట పటిమ, పేద ప్రజల సంక్షేమం పట్ల

చూపిన నిబద్ధత భావితరాలకు ఆదర్శమన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి పేదల సంక్షేమం కోసం పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సంజీవ, ఐలమ్మ ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ సభ్యులు రాములు, చెన్నయ్య, సత్తయ్య, సునీత, జిల్లా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మురళి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మోతీలాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

నల్లగొండ/దేవరకొండ, సెప్టెంబర్ 25 (అన్వేషనేత్రం): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం కమ్మేపల్లిలోని గిరిజన బాలుర పాఠశాల, కళాశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ప్రహరీ, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వసతి గృహం వంటి సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన చైర్మన్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, వారి బంగారు భవిష్యత్ వారి చేతుల్లోనే ఉందన్నారు. భవిష్యత్‌లో న్యాయవాదులు, ఎస్పీలు, డీఎస్పీలు వంటి ఉన్నత పదవులను చేపట్టే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, వారి పేరును నిలబెట్టాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ మాట్లాడుతూ వెనుకబడిన గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి సూచనలు చేస్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రేణికుంట ప్రవీణ్, లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి కమలాకర్‌రెడ్డి, ప్రాంతీయ సమన్వయ అధికారి నరసింహారావు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, సహాయ ముఖ్య వైద్యాధికారి వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో పార్వతి, ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణతోనే ఆరోగ్యకర భవిష్యత్తు

పర్యావరణాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

నల్లగొండలో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం

సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హిమబిందు

నల్లగొండ, సెప్టెంబర్ 26 (అన్వేషనేత్రం): ప్రకృతి సమతుల్యతను కాపాడితేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించగలమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హిమబిందు అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హిమబిందు మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యత దెబ్బతింటే గాలి, నీరు, నేల కాలుష్యం పెరిగి ప్రజల

ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, ఆరోగ్యకరమైన నేల ఆరోగ్యకర సమాజానికి పునాదులని తెలిపారు. నల్లగొండ రెవెన్యూ డివిజన్ అధికారి వై. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రకృతిని కాపాడితేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు' అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, నీటి వనరులను కాపాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. 'ప్రకృతి రక్షణ మన బాధ్యత.. ఆరోగ్య రక్షణ మన భవిష్యత్తు' అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామల నాగసేనారెడ్డి, నల్లగొండ జిల్లా సంక్షేమ అధికారి లావణ్యకుమారి, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి చంద్రకళ, పాల్‌రెడ్డి ఫౌండేషన్‌కు చెందిన పాల్‌రెడ్డి రామ్‌రెడ్డి, నవయువ ఫౌండేషన్ అధ్యక్షుడు కట్కూరి విష్ణురెడ్డి, ఇండియన్ ఎన్విరాన్‌మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ యాదవ్, చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ నిర్వాహకురాలు బొడ్డుపల్లి శ్రీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ ఆరోగ్య సమస్యలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.

పోషణ అభియాన్ 9వ పోషణ మాస సంబరాలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :26 (అన్వేషనేత్రం): సూర్యాపేట పట్టణంలోని స్థానిక 7వ వార్డు ఏకలవ్య కమ్యూనిటీ హాల్ లో సెక్టార్ లెవెల్ పోషణ అభియాన్ పోషణ మాస సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా బాలింతలు, తల్లులు, పిల్లలకు అక్షరభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం చేసి గర్భిణీ స్త్రీలకు పోషణ విలువలు కలిగిన ఆహారం అందించడంతోపాటు వారు గర్భిణీతో ఉన్నప్పుడు ఎలా ఉండాలి ఎలాంటి ఆహారం తీసుకోవాలి

ప్రోటీన్స్ కలిగిన ఆహారం తినాలి అని తెలియజేస్తూ చిన్న పిల్లలు అంగన్వాడి కేంద్రం తో పాటు ఇంట్లో ఉన్నప్పుడు వారిని ఎలా పెంచాలి ఎలాంటి ఆహారం ఇయ్యాలని బాలింతలకు తల్లులకు పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెక్టర్ లెవెల్ లో ఉన్న వార్డు కౌన్సిలర్లు 7వ వార్డు కౌన్సిలర్, 8వ వార్డు, 9వ వార్డు, 23వ వార్డు, 24 వ వార్డు, 25వ, వార్డు, 32 వ వార్డు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుబ్బలక్ష్మి, సూపర్వైజర్లు నాగమణి, వీరమ్మ, స్వర్ణలత, కళావతి, అంగన్వాడి టీచర్లు తంతెనపల్లి సుజాత, సంధ్య, చంద్రకళ, వివిధ అంగన్వాడీల సెంటర్ల అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు..

చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

అన్వేషనేత్రం, హైదరాబాద్:

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనిత మహిళా లోకానికి స్ఫూర్తిప్రదాత వీరనారి చిట్యాల ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యం, తెగువ, పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటిచెప్పాయి
అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ గారి పోరాట జీవితం తెలంగాణ మట్టిలో నాటుకుపోయిన పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. ఆమె ధైర్యసాహసాలు, చైతన్యం, నిబద్ధత నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకం.వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలికి ఘన నివాళులు అర్పించారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, చేరువగా

ఫోన్ చేయడం లేదా మీ సేవ పోర్టల్ లో స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా ఇంటి వద్ద నుంచే సేవలు పొందే అవకాశం.జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస ధృవీకరణ పత్రాలు తదితర కీలక పౌర సేవలు తొలి దశలో "క్యూఆర్" ప్రాంతాల్లో అమలు; అనంతరం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరణ

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

ఆట

ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు మళ్లీ గాయం.. కివీస్‌తో సిరీస్‌కు దూరం

న్యూఢిల్లీ: ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా(మళ్లీ గాయపడ్డాడు. కొత్తగా అతని కుడి కాలికి గాయమైంది. దీంతో న్యూజిలాండ్‌తో జరగనున్న సిరీస్‌కు అతను దూరం కానున్నాడు. బెంగుళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటున్న హార్దిక్ పాండ్యా.. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో గాయంతో ఇబ్బందిపడ్డాడు. కుడి కాలి మోకాలు కింద భాగంలో అతనికి తీవ్రంగా నొప్పి వచ్చింది. అయితే స్కానింగ్ రిపోర్టుల ఆధారంగా అతను కనీసం మూడు వారాల పాటు రెస్టు తీసుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి సెప్టెంబర్ 20వ తేదీనే అతను భారత జట్టుతో కలవాల్సి ఉంది. ఇక అక్టోబర్ 6వ తేదీ నుంచి ఆస్ట్రేలియా-ఏ జట్టుతో జరిగే వన్డే సిరీస్‌కు అతను ఎంపికయ్యాడు. కానీ తాజా స్కానింగ్ రిపోర్టు వల్ల అతను క్రికెట్‌కు దూరం కావాల్సి వస్తోంది. బీసీసీఐ మెడికల్ ప్యానెల్ హెడ్ డాక్టర్ దిన్‌షా పర్దివాలా ఆ రిపోర్టులను పరిశీలించారు.న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్ అక్టోబర్ 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. ఆ తర్వాత వన్డే సిరీస్ జరుగుతుంది. అయితే అప్పటి వరకు హార్దిక్ పాండ్యా కోలుకోవడం అసంభవంగా కనిపిస్తున్నది. వాస్తవానికి ఆసియా గేమ్స్‌లో ఆడేందుకు పాండ్యా జపాన్ వెళ్లాలని బీసీసీఐ భావించింది. వీసా వర్క్ కోసం అతని పాస్‌పోర్టు కూడా తీసుకున్నది. కానీ ఆఫ్ఘనిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు ముందు అతను సడెన్‌గా నొప్పితో బాధపడ్డాడు. కొన్ని రోజుల పాటు రెస్టు తీసుకోవాలని అతనే భావించాడు. అయితే ఫిట్‌నెస్ పరీక్షలో అతనికి మళ్లీ నొప్పి రావడంతో కివీస్ సిరీస్ నుంచి తప్పుకోవాల్సి వస్తోంది. ఒకవేళ ఫిట్ అయితే పాండ్యా మళ్లీ జింబాబ్వేతో జరిగే వన్డే సిరీస్‌లో ఆడే అవకాశం ఉంటుంది.



44 ఏండ్ల నిరీక్షణకు తెర.. ఆసియా క్రీడల మారథాన్‌లో భారత్‌కు రజతం

ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్ సావన్ బర్వాల్ చరిత్ర సృష్టించాడు. పురుషుల మారథాన్‌లో రజత పతకం సాధించి.. ఈ విభాగంలో భారత్ 44 ఏండ్ల నిరీక్షణకు తెరదించాడు. జపాన్‌లోని నాగోయాలో శనివారం జరిగిన ఫైనల్లో బర్వాల్ 2 గంటల 11 నిమిషాల 37 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. దీంతో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో పాటు కొత్త జాతీయ రికార్డును నమోదు చేశాడు.మారథాన్‌లో భారత్ చివరిసారిగా 1982 ఢిల్లీ ఆసియా క్రీడల్లో పతకం సాధించింది. అప్పట్లో హోసూర్ కుక్కప్ప సీతారామ కాంస్య పతకం గెలిచారు. తాజాగా బర్వాల్ రజతం సాధించడంతో 44 ఏండ్ల తర్వాత భారత్‌కు ఈ విభాగంలో మళ్లీ పతకం దక్కింది.

ఎవరీ సావన్ బర్వాల్?

సావన్ బర్వాల్ హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి జిల్లా జోగిందర్‌నగర్ ప్రాంతానికి చెందినవాడు. చిన్నతనంలో ప్రత్యేకంగా రన్నర్ కావాలనే లక్ష్యంతో క్రీడల్లోకి రాలేదు. పాఠశాల స్థాయిలో పరుగుపందేల్లో పాల్గొంటూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడంతో అథ్లెటిక్స్‌పై ఆసక్తి పెంచుకున్నాడు. 2019లో భారత సైన్యంలో చేరిన తర్వాత క్రీడను వృత్తిగా కొనసాగించాడు.మారథాన్‌కు మారకముందు బర్వాల్ ఎక్కువగా ట్రాక్ ఈవెంట్లలోనే పోటీపడ్డాడు. 5,000 మీటర్లు, 10,000 మీటర్లతోపాటు ఇతర దీర్ఘదూర పరుగుల్లో పాల్గొన్నాడు. 2025 నేషనల్ గేమ్స్‌లో 5,000, 10,000 మీటర్లలో స్వర్ణాలు సాధించడంతో పాటు మీట్ రికార్డులు నమోదు చేశారు.

అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక



సినిమా

CINEMA

తెలుగు టెలివిషన్ 24 క్రాఫ్ట్స్ తో ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ చర్చలు

ఆంధ్రప్రదేశ్ సినీ, టీవీ, నాటక రంగాల నంది అవార్డులకు సంబంధించి ఇటీవల ఏపీ ఎఫ్డిసి నుండి ప్రకటన వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. దీనికి సంబంధించి ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారు, ఎఫ్డిసి సభ్యులు బుర్ర సాయి మాధవ్ గారు, మీర్ గారు, టివి ఁ ఓటీటీ సౌత్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు గారు, టీవీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నాని గారు, తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ గారు, టీవీ రంగానికి చెందిన 24 క్రాఫ్ట్స్ వ్యక్తులతో చర్చలు జరపడం జరిగింది. ఈ చర్చలలో భరత్ భూషణ్ గారు గత కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోయిన నంది అవార్డులను త్వరలోనే అందజేస్తామని తెలిపారు. 2017 నుండి 2024 వరకు ఉన్న అవార్డులను ఏ విధంగా ఇస్తారనే విషయాన్ని త్వరలో ప్రకటిస్తామని, 2025 సంవత్సరం నుండి నంది అవార్డులు ప్రతి సంవత్సరం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఈ అవార్డుల ఫంక్షన్ తిరుపతిలో ఒక్క రోజులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో నవంబర్ చివరిలో లేదా డిసెంబర్ మొదటి వారంలో అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నట్లు భరత్ భూషణ్ తెలిపారు. అలాగే టీవీ రంగానికి సంబంధించిన పలు ప్రోగ్రాములు లేదా షూటింగులు ఆంధ్రప్రదేశ్ లో జరిగే విధంగా చూడాలని ఆయన కోరారు. కేవలం కొంతవరకు మాత్రమే ఆంధ్రప్రదేశ్లో షూటింగ్ చేయడం కాకుండా వీలైనంత వరకు అధికంగా అక్కడ షూటింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన టీవీ రంగం వారిని కోరారు. ఈ సందర్భంగా టీవీ రంగం నుండి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ టీవీ రంగానికి సంబంధించిన షూటింగులు ఆంధ్రప్రదేశ్లో తప్పకుండా చేస్తామని కానీ వారికి అక్కడ ప్రభుత్వం పూర్తి సహకారం అందేలా చూడాలని వారు ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారికి విన్నవించుకున్నారు.

లవ్ వార్' మూవీ నుండి అలియాభట్ ఫస్ట్ లుక్

ఐబీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన తర్వాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న 'లవ్ ఁ వార్' చిత్రంలో అలియా భట్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో అలియా ఇంతకుముందెన్నడూ కనిపించని గ్లామరస్ లుక్‌లో మెరిసింది. 2027లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'లవ్ ఁ వార్' ఒకటి. ఈ సినిమాలో సంజయ్ లీలా భన్సాలీ తన గత చిత్రాలకు భిన్నమైన ఆధునిక ప్రపంచాన్ని చూపించబోతున్నారు. మేకర్స్ సోషల్ మీడియాలో అలియా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. విడుదలైన ఈ పోస్టర్‌లో అలియా స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన హెడ్‌పీస్‌తో కుర్చీలో కూర్చుని కనిపించింది. ఆమె లుక్, స్టైలింగ్, హావభావాలు రెట్రో ఫీల్‌ను అందిస్తున్నాయి. ఈ పాత్రలో అలియా పూర్తిగా కొత్త అవతార్‌లో కనిపించనుందని పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'లవ్ ఁ వార్'లో రణబీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 21న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

'హాయ్' మూవీ సెప్టెంబర్ 25 నుంచి తమిళ జీ5లో స్ట్రీమింగ్

భారతదేశంలోని అగ్రశ్రేణి సూపర్‌స్టార్స్ నటించిన పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన తమిళ జీ5 తన విజయ పరంపరను కొనసాగిస్తోంది. 'జననాయగన్'కు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత, ఇప్పుడు నయనతార, కవిన్ నటించిన 'హాయ్' చిత్రంతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. విభిన్నమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రం.. నేటితరం సంబంధాలను సరికొత్త కోణంలో ఆవిష్కరిస్తూ, హృదయాన్ని హత్తుకునే ప్రేమకథగా అలరించనుంది. నయనతార, కవిన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'హాయ్' చిత్రం.. నేటితరం సంబంధాలు, ప్రేమను హృదయానికి హత్తుకునేలా, భావోద్వేగంగా ఆవిష్కరిస్తుంది. నయన్, కవిన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా.. తెరపై వారి కెమిస్ట్రీ కథకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. నయనతార.. ఆత్మవిశ్వాసం, హుందాతనం, స్వతంత్ర భావాలున్న మహిళ పాత్రలో సహజంగా ఒదిగిపోయారు. ఇక కవిన్.. నిజాయతీ, అమాయకత్వం కలగలిసిన యువకుడిగా ఆకట్టుకున్నారు. అతడి పాత్రలో కనిపించే సున్నితమైన భావోద్వేగాలు ప్రేక్షకులకు వెంటనే కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. ఇద్దరి నటన సహజత్వం ఉట్టిపడేలా, ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రలను ఆవిష్కరించాయి. విష్ణు ఎడవన్ దర్శకత్వం వహించిన 'హాయ్'.. ప్రేమలో బాధ, తిరస్కరణలు ఎదురైనప్పటికీ ప్రేమ కోసం వెతకడం ఆపని ఓ యువకుడి కథను చెబుతుంది. మరోవైపు కుటుంబ సమస్యలతో సతమతమవుతూ, తనకు ఇష్టం లేని పెళ్లి నుంచి తప్పించుకోవాలని ప్రయత్నించే ఓ యువతి కథ కూడా ఇందులో ఉంటుంది. వీరిద్దరి జీవితాలు అనుకోకుండా కలిసిన తర్వాత.. ప్రేమ, అంగీకారం, తమను తాము తెలుసుకునే ప్రయాణం మొదలవుతుంది. ఈ చిత్రంలో ఇంకా ప్రముఖ నటీనటులు రాధికా శరత్‌కుమార్, దివంగత నటుడు కె. భాగ్యరాజ్, ప్రభు తదితరులు నటించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434